క్లుప్తంగా

తాళ్లవలసలో వైద్య శిబిరం



వైద్యసేవలు అందిస్తున్న దృశ్యం

లావేరు: ఉచిత వైద్య శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు అన్నారు. తాళ్లవలసలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి వైద్య సిబ్బంది ఆరోగ్య తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త ఓటరు జాబితాకు సహకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి

శ్రీకాకుళం రూరల్: కొత్తగా రూపొందిస్తున్న ఓటరు జాబితాకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని శ్రీకాకుళం ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి కోరారు. శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మార్పులు, చేర్పులతో పాటు కొత్త ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు వివరించారు. ఇంటింటా సర్వేకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజు, ఎన్నికల డీటీ హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో నాణ్యమైన బోధన



వెంకటాపురం హైస్కూల్లో సెమిస్టర్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, హెచ్ఎం

లావేరు: నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని వెంకటాపురం పంచాయతీ సర్పంచ్ బొంతు అరుణ ఎల్లంనాయుడు, హైస్కూల్ హెచ్ఎం అరుణకుమారి అన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బొంతు ఎల్లంనాయుడు, శనపతి అప్పలస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన భోజనం



భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ

జి.సిగడాం: విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించడానికి జగనన్న గోరుముద్ద పథకం వరమని ఎంఈఓ అరసాడ రవి అన్నారు. మంగళవారం సంతవురిటి జెడ్పీ హైస్కూల్లో జగనన్న గోరుముద్ద పథకం అమలుపై ఆరా తీశారు. సిబ్బందికి సూచనలందించారు. హెచ్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐసీడీఎస్ శ్రీకాకుళం నగర ప్రాజెక్టు సీడీపీవో జి.శోభారాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18వ వార్డు యాతవీధిలో హెల్పర్ పోస్టు(బీసీ-ఈ), 21వ వార్డు నక్కవీధిలో హెల్పర్ పోస్టు(బీసీ-డి)కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆగస్టు 3లోగా సంబంధిత ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని పేర్కొన్నారు.

కళ్లను నిర్లక్ష్యం చేయవద్దు



మాట్లాడుతున్న రోటరీక్లబ్ అధ్యక్షురాలు గీతాశ్రీకాంత్

శ్రీకాకుళం అర్బన్: కళ్లకలకలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని కంటి వైద్య నిపుణులు, రొటేరియన్ డాక్టర్ అనూష అన్నారు. కొద్దిరోజులుగా జిల్లాలో కళ్లకలక విస్తృతంగా ఉన్న నేపథ్యంలో రోటరీ క్లబ్ శ్రీకాకుళం, యువ టూరిజం క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని టీపీఎంహెచ్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాంటీబయాటిక్ చుక్కల మందు రోజుకు నాలుగు సార్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్, రోటరీ సెక్రటరీ అన్నెపు అనంతరావు, టూరిజం అధికారి నారాయణరావు, హెచ్ఎం ఎం.చంద్రశేఖర్, నీరజ, జైశ్రీరామ్, బ్రహ్మాజీ, తిర్లంగి రమేష్, బరాటం శ్రీనివాస్, శివశంకర్ పాల్గొన్నారు.

నేడు సింహద్వారం ఆవిష్కరణ

గార: డిఫెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సతివాడ(డ్వాస్) ఆధ్వర్యంలో గార మండలం సతివాడ గ్రామంలో నిర్మించిన సింహద్వారాన్ని బుధవారం ఆవిష్కరించనున్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా మాజీ సైనికుల సమాఖ్య చైర్మన్ పి.ఈశ్వరరావు, అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు హాజరుకానున్నారు.



ఆధార్ కార్డు ద్వారా టమాటా కొనుగోలు చేసిన మహిళ



రైతుబజారులో టమాటా విక్రయ కేంద్రం వద్ద బారులు తీరిన మహిళలు



పురుషుల క్యూ

రండి బాబూ.. రండి!

మార్కెట్‌లో టమాటా ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు రాయితీపై టమాటాలు విక్రయించేందుకు సిద్ధమైంది. దీనిలో భాగంగా మంగళవారం శ్రీకాకుళం రైతుబజారులో ప్రత్యేక టమాటా విక్రయ కేంద్రం ప్రారంభించారు. మనిషికి ఒక కేజీ చొప్పున కిలో రూ.50కే టమాటాలు విక్రయిస్తుండటంతో జనం బారులు తీరారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం



టమాటాలు



టమాటాలు కొనుగోలు చేస్తూ..

ఆగస్టులో ఇంద్రపుష్కరిణి పనులు



సమావేశంలో పాల్గొన్న పాలకమండలి సభ్యులు

- ఇకపై వారానికి ఒకరోజు సౌరహోమం
- ప్రైవేటు సంస్థకు మరుగుదొడ్ల నిర్వహణ
- ఆలయంలో ఇంటిదొంగల సంగతి తేల్చాల్సిందే..
- 'సాక్షి' కథనాన్ని ప్రస్తావిస్తూ సాగిన ఆలయ పాలక మండలి సమావేశం

అరసవల్లి: అరసవల్లి ఆలయ ఇంద్రపుష్కరిణి అభివృద్ధి పనులకు వచ్చే నెల మొదటివారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు చేతుల మీదుగా శంకుస్థాపనతో పాటు మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నామని ఆలయ పాలకమండలి సభ్యులు ప్రకటించారు. మంగళవారం ఆలయ పాలకమండలి సభ్యుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎక్స్‌అఫీషియో మెంబర్ ఇప్పిలి శంకరశర్మ, ఈవో వి.హరి సూర్యప్రకాష్‌ల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆలయానికి సంబంధించి పలు అంతర్గత నివేదికలు, ఉన్నతాధికారుల ఉత్తర్వులను బయటవారికి చేరవేస్తున్న వైనంపై 'సాక్షి'లో 'ఆదిత్యాలయంలో ఇంటి దొంగలు' పేరిట ప్రచురితమైన కథనంపై పాలకమండలి సభ్యుడు మండవిల్లి రవి ప్రస్తావిస్తూ...ఇలాంటి తప్పుడు పనులను చేస్తున్న వారిని వెంటనే గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని ఈవోను ఆదేశించారు. అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు ఉద్దేశించిన ఆకాశరామన్న ఉత్తరాలను ఖండించారు. అనంతరం పలు అంశాలపై సభ్యులు తీర్మానాలు చేశారు.

- స్వామి వారికి వినియోగించని బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులను గోల్డ్ బాండ్ స్కీంలో పెట్టడం
- ఇకపై వారంలో ఒకరోజు భక్తుల కోరికమేరకు సౌరహోమం
- భక్తుల విరాళాలతో నిర్మించిన మరుగుదొడ్ల కాంప్లెక్సుల నిర్వహణ హక్కులను ప్రైవేటు సంస్థకు అప్పగించేందుకు దేవదాయ శాఖ కమిషనర్ ఆమోదం కోసం పంపించడం.
- ఆలయ ఆస్థాన మంగళవాయిద్యకారులకు ఇప్పటివరకు చెల్లిస్తున్న దినసరి వేతనం రూ.250 నుంచి రూ.350కి పెంచేలా కమిషనర్ అనుమతికి పంపించడం.
- ఇంద్రపుష్కరిణి పనులను కార్తీకమాసం తెప్పోత్సవానికి పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావడం.
- ఆలయంలో దినసరి వేతనాలు విధానంలో పని చేస్తున్న వారిలో విధులకు సక్రమంగా హాజరుకానివారిపై వేటు వేయాలని సభ్యులు తీర్మానించారు. వీరిని వెంటనే గుర్తించి నిర్ణయాన్ని అమలు చేయాలన్నారు.
- దేవస్థాన ప్రాంగణంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానాలకు చెందిన వసతి సత్రం శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ భవనాన్ని కూల్చివేయాలని తీర్మానించి, సదరు లేఖను టీటీడీ అధికారులకు పంపించేలా నిర్ణయించారు.
- ఆలయ రాజగోపురం వద్ద కొబ్బరికాయలను కొట్టే విధానాన్ని నిలిపివేసి, ఆలయం బయట ప్రత్యేక ప్రదేశంలో కొట్టేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.
- రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయించడాన్ని ఆలయ పాలకమండలి సభ్యురాలు ద్వారపు అనూరాధ హర్షం వ్యక్తం చేస్తూ ఉద్యోగులకు, సభ్యులందరికీ స్వీట్లు పంచిపెట్టారు. సమావేశంలో ఎక్స్‌అఫీసియో మెంబర్ ఇప్పిలి శంకరశర్మ, ఈఓ వి.హరిసూర్యప్రకాష్, పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, ద్వారపు అనూరాధ, లుకలాపు గోవిందరావు, మైలపల్లి లక్ష్మి, జోగి మల్లెమ్మ, ఎస్.కోటేశ్వర చౌదరి, జలగడుగుల శ్రీనివాస్, దుక్క గనిరాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటర్ల జాబితా



పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఎస్‌డీసీ మురళీకృష్ణ



ఇంటింటా ఓటర్ సర్వే పరిశీలిస్తున్న దృశ్యం

రణస్థలం: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం ఇంటింటికి వెళ్లి ఓటర్ నమోదు సర్వే చేపట్టి అన్ని పార్టీల ఆమోదంతో సమగ్రమైన ఓటర్లు జాబితా సిద్ధం చేస్తున్నామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎచ్చెర్ల నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి పి.మురళీకృష్ణ తెలిపారు. రణస్థలం తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితాపై సమావేశం నిర్వహించారు. అనంతరం జె.ఆర్.పురంలోని 133, 134 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఇంటింటా ఓటర్ సర్వే పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలగింపులు, సవరణలు, చేర్పుల జాబితాను పార్టీల ప్రతినిధులకు అందించామని, అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఒక కుటుంబం ఒకే బూత్‌లో ఉండేలా సర్వే సమగ్రంగా జరుగుతోందన్నారు. అనంతరం వివిధ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ సర్వీస్ ఓటర్ల జాబితా ఇవ్వాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారి ఓటు నమోదు పక్కాగా జరగాలని సూచించారు. గ్రామ స్థాయిలో ప్రతి సోమవారం బూత్ లెవెల్ అధికారి అన్ని పార్టీల ప్రతినిధుల సమక్షంలో గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేసి ఓట్ల తొలగింపులు, చేర్పులపై సమగ్ర వివరాలు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో రణస్థలం, లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల తహసీల్దార్లు సనపల కిరణ్‌కుమార్, దిలీప్ చక్రవర్తి, పప్పల వేణుగోపాల్, టి.సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, కొత్తకోట్ల సింహాద్రి, గొర్లె శ్రీహరి, మైలపల్లి పోలీసు, బీఎల్వో లుకలాపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో స్థానిక సంస్థల నిధులు రూ. 4 లక్షల అంచనాతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు, డ్రైనేజ్ పనులను ఎంపీపీ మంగళవారం ప్రారంభించారు. నాణ్యతా ప్రమాణాతో పనులు నిర్వహించాలని సూచించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, సర్పంచ్‌లు నేతింటి యమున, బొడ్డేపల్లి గజలక్ష్మి, ఎంపీటీ సీటు గురుగుబెల్లి నర్సింగరావు, అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి, నాయకులు నేతింటి నీలం, బొడ్డేపల్లి సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం నారాయణ పురం కుడికాలువను ఎంపీపీ మొదలవలస చిరంజీవి మంగళవారం పరిశీలించారు.

శ్రీకాంత్‌కు నాట్యవిజ్ఞాన్ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న శ్రీకాంత్

శ్రీకాకుళం కల్చరల్: విజయవాడలోని వాగ్దేవి కూచిపూడి నాట్యాలయం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన నృత్య నీరాజనంలో భాగంగా శ్రీకాకుళం పట్టణానికి చెందిన శివశ్రీ నృత్య కళానికేతన్ నృత్య దర్శకుడు డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్ నాట్య విజ్ఞాన్ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 24 వరకు సప్ప శివకుమార్ ఆధ్వర్యంలో వెరలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం ఆడిటోరియంలో కూచిపూడి నాట్యంలో విశేష కృషి చేసిన తనకు ఈ పురస్కారంతో గౌరవించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరీక్షల విభాగం కమిషనర్ డి.దేవానంద్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను పలువురు అభినందించారు.

స్వాతంత్య్ర పోటీల నిర్వహణకు కమిటీలు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అన్నారు. మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఒక్కొక్క కమిటీకి బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. సభ్యులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి పొన్నాడ రాములు, జి.భాస్కరరావు, చిన్నారావు, భవానీప్రసాద్, నాయుడు, హరిప్రియ, సీనియర్ న్యాయవాదులు జి.వాసుదేవరావు, రమణ్ దయాల్, శిష్టు రమేషన్, కృష్ణచంద్, క్రాంతి, సుభాష్, కె.నాగభూషణరావు, ఎస్.తవిటినాయుడు, ఖగేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యున్ని దర్శించుకున్న ప్రముఖులు



ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో, పాలకమండలి సభ్యులు



ఇంజినీరింగ్ అధికారులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈవో

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విజయనగరం జిల్లా బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట అప్పలనాయుడు కుటుంబసమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఈవో వి.హరిసూర్యప్రకాష్‌లు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. ఆల్‌ఇండియా రేడియో ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ అధికారులు సి.సుబ్బారావు, పి.రంగస్వామి కూడా స్వామివారిని దర్శించుకున్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): సమాజసేవకులు, ఉపాధ్యాయులు, వైద్యులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులు, విద్యావంతుల్లో ప్రతిభ గలవారిని గుర్తించి అవార్డులు అందించనున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈ.ఎస్.ఎస్ నారాయణస్వామి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సేవాభారతి, తెలుగుతేజం జాతీయ అవార్డులను ఆగస్టు 15న ప్రదానం చేస్తామని తెలిపారు. అర్హత గల వారు 9652347207 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సంక్షేమానికి సంపూర్ణ భరోసా 'సురక్ష'



శ్రీకాకుళం రూరల్: ధ్రువపత్రం అందజేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



లావేరు: తాళ్లవలసలో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు



రణస్థలం: అర్హులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఏవో ధనుంజయరావు



ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి



జి.సిగడాం: సంతవురిటిలో ధ్రువపత్రాలను అందిస్తున్న నాయకులు

శ్రీకాకుళం రూరల్: ప్రతిపక్ష నేత చంద్రబాబు హామీలను నమ్మి ఎవ్వరూ మోసపోవద్దని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కళ్లేపల్లిలో సర్పంచ్ గంగు నరేంద్రకుమార్, గంగు నాగరత్నం, పెదగనగళ్లవానిపేటలో మాజీ సర్పంచ్ చీకటి గురుమూర్తి అధ్యక్షతన మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 రకాలైన ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే అందిస్తున్నట్లు చెప్పారు. కళ్లేపల్లిలో వివిధ సంక్షేమ పథకాల పేరిట ఇప్పటి వరకు రూ.14కోట్ల 35 లక్షలు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ రుప్ప దివ్య, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పార్టీ నాయకులు మూకళ్ల జయానంద్, సుగుణ, బాణ రామకిషోర్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

- లావేరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సేవల సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు లావేరు ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నారాయణమూర్తి తెలిపారు. తాళ్లవలస సచివాలయం వద్ద మంగళవారం జగనన్న సురక్షలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సచివాలయం కన్వీనర్ ఎం.శిమ్మినాయుడు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- జి.సిగడాం: అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం వరమని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. సంతవురిటి, నడిమివలస గ్రామాల్లో జగనన్న సురక్షలో భాగంగా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచులు బుడారి లక్ష్మణరావు, బాలి సావిత్రమ్మ మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, ఎంపీడీఓ నిశ్చల, డీటీ ఎన్ నిర్మల, ఈఓపీఆర్‌డీ ఎస్.శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వాండ్రంగి అరుణకుమారి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ పాల్గొన్నారు.
- రణస్థలం: అర్హులైన లబ్ధిదారులందరికీ జగనన్న సురక్ష పథకం ద్వారా సత్వరమే సేవలు అందిస్తున్నామని మండల పరిషత్ ఏవో వి.ధనుంజయరావు తెలిపారు. పైడిభీమవరం-11లో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ఏ.ప్రభాకరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- ఎచ్చెర్ల క్యాంపస్: శతశాతం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేయడమే లక్ష్యమని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. పొన్నాడ, కొత్తపేట గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్షలో భాగంగా ధ్రువపత్రాలు అందజేశారు.

వైద్య శిబిరానికి స్పందన



గూనపాలెంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): శ్రీకాకుళం నగరంలోని 12వ డివిజన్ గూనపాలెం, మేదరవీధిలో వైఎస్ఆర్ సీపీ ఇన్‌చార్జి ఈ.శోభన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జెమ్స్ ఆస్పత్రి వైద్యులు వచ్చి పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శోభన్ మాట్లాడుతూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదేశాల మేరకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పొన్నుస్వామి, ఎస్.సూరిబాబు. ఆర్.యుగంధర్, ఆర్.లక్ష్మణరావు, నాగభూషణ్, అంగన్వాడీ కార్యకర్తలు టి.రాజేశ్వరి, ఆదిలక్ష్మి, హైమావతి, బిందు, కళ్యాణి, రత్నలక్ష్మి, ఆర్పీలు పి.జ్యోతి, గీత, అరుణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.